***RELEASED FROM***
***CPI(M) State Office***
H.No. 27-28-12, Yamalavari Street,
Governor Pet, Vijayawada -2
PH 0866 - 2577202, Fax : 0866-2577203.
E-mail: cpimap@gmail.com

# వామపక్ష పార్టీలు

విజయవాడ,
తేది : 19 ఆగష్టు, 2020.

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
వెలగపూడి.

**ప్రచురణార్థం:** ఈరోజు వామపక్ష పార్టీలు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం.
**– జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**విషయం : ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ సెల్ సమీక్ష జరపాలి – దళితులపై దాడులు అరికట్టాలని కోరుతూ...**

**ఆర్యా!**

రాష్ట్రంలో దళితులపై దాడులు ఇటీవల కాలంలో నిరాటంకంగా జరుగుతున్నాయి. జస్టిస్ పున్నయ్య కమీషన్ సిఫార్సులు సక్రమంగా అమలు కావడం లేదు. మీ అధ్యక్షతనగల ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ సెల్‌లు కూడా ఈ సంవత్సరం కాలంలో సమావేశం కాలేదు. జిల్లా మరియు క్రింది స్థాయిలో కలెక్టర్, ఆర్డీవో, ఎమ్మార్వోలు, క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించి దాడులపై సమీక్షించి చర్యలు తీసుకోవాల్సి ఉంది. కానీ అది జరగనందున పెత్తందార్లు, భూస్వాములు దళితులు, గిరిజనులపై దౌర్జన్యాలు, దాడులు ఎక్కువైపోతున్నాయి. ప్రభుత్వ వ్యవస్థ వెంటనే స్పందించి ఎక్కడికక్కడ దాడులు చేసినవారిపై తగు చర్యలు తీసుకోకపోవడంతో దళితులు అభద్రతాభావంలోకి నెట్టబడుతున్నారు.

ఇటీవల కాలంలో రాష్ట్రంలో జరిగిన కొన్ని ఘటనలు మీ దృష్టికి తీసుకువస్తున్నాము.

**(1)** ప్రకాశం జిల్లా అద్దంకిలో అగ్రకుల వ్యక్తి నెల్లూరు జిల్లాకు సంబంధించిన దళిత అమ్మాయిని ప్రేమించి పెళ్లి చేసుకొని అమ్మాయి పుట్టిన తరువాత మద్దిపాడు మండలం మెయిన్ రోడ్డు ప్రక్కన భార్యను, బిడ్డను అన్యాయంగా చంపి పెట్రోల్ పోసి తగలబెట్టాడు. దీనిపై నేటికీ తగిన చర్యలు లేవు.

**(2)** చిత్తూరు జిల్లా పలమనేరు మండలంలో ఊసరపెంట గ్రామంలో బిసి కులానికి చెందిన అమ్మాయి దళిత యువకుడిని ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. గర్భవతిగా ఉన్న ఆ అమ్మాయిని తల్లిదండ్రులు, బంధువులు కొట్టి చంపేశారు. దీనిపై పోలీసు అధికారులు, రెవెన్యూ అధికారులు జోక్యం చేసుకొని అబ్బాయికి కొన్ని హామీలు ఇచ్చినా అమలు కాలేదు.

**(3)** అనంతపురం జిల్లా కోనఉప్పలపాడు గ్రామంలో వివాహిత దళిత స్త్రీని అగ్రకులానికి చెందిన వ్యక్తి తన కోర్కెను తీర్చమని చాలా కాలంగా వెంటబడుతున్నాడు. ఈ అమ్మాయి నిరాకరిస్తూ వచ్చింది. ఒకరోజు సాయంకాలం దళిత స్త్రీ ఇంటిలోనే మానభంగం చేయడానికి ప్రయత్నం చేశాడు. ఈ అమ్మాయి కేకలు వేయడంతో ప్రజలు గుమిగూడారు. పారిపోయిన అతను తన వర్గానికి చెందిన 300 మందితో దళిత పేటపై దాడి చేశారు. ఇంత జరిగినా కూడా పోలీసుల నుండి సరైన చర్యలు లేవు.

**(4)** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలంలో అధికార పార్టీకి చెందిన మాజీ సర్పంచ్ ఇసుక దందాను దళిత యువకుడు వరప్రసాద్ ప్రశ్నించినందుకు కొట్టి పోలీసులకు అప్పగించారు. పోలీసు స్టేషన్‌లో ఎస్.ఐ. కానిస్టేబుల్ ప్రసాద్‌కు గుండు గీయించారు. ఈ విధంగా విచ్చలవిడిగా పోలీసుల ప్రవర్తనను నివారించడానికి వీలుగా ప్రభుత్వం వ్యవహరించలేదు.

**(5)** రాజమండ్రి వద్ద మధురపూడి గ్రామానికి చెందిన 14 సంవత్సరాల దళిత మైనర్ బాలికను అగ్రకుల యువకులు కిడ్నాప్ చేసి కొన్ని రోజులపాటు సామూహికంగా అత్యాచారం చేసి కొన్ని రోజుల తరువాత రోడ్డు ప్రక్కన పడేసి పోయారు. దళిత అమ్మాయికి ఇంత ఘోర అన్యాయం జరిగింది. దోషులను కఠినంగా శిక్షించాలని, బాధితులను ఆదుకోవాలని ప్రజలు ఆందోళన చేస్తున్నారు.

**"త్రిప్పి చూడగలరు"**

**(6)** చీరాలలో కరోనా కాలంలో బైక్ మీద వెళ్తున్న ఇద్దరు దళిత యువకుల్ని ఎస్.ఐ. ఆపి మాస్కు లేదనే కారణంగా కిరణ్‌కుమార్ అనే యువకుడిని కొట్టడం జరిగింది. ఇతని తలకు తీవ్రమైన గాయం కావడంతో ఆసుపత్రిలో చేరిన తరువాత చనిపోయాడు.

**(7)** శ్రీకాకుళం జిల్లా పలాసాలో ఇళ్ళ స్థలాలు మంజూరు చేయడంలో అవకతవకలు జరిగాయని ఒక దళితుడు అధికార పార్టీ నాయకుడిని అక్రమాలపై ప్రశ్నించినందుకు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పది మందిలో బహిరంగంగా కాలుతో దళితుడి కడుపుపై తన్నాడు. రక్షణ కల్పించాల్సిన అధికారులే దళితులపై దాడులు చేస్తే ఇక దళితులకు రక్షణ ఏది?

**(8)** శ్రీకాకుళం జిల్లా పోలాకి మండలం చాట్లబసివివలస గ్రామంలో 13 ఎకరాలు దళితుల భూమిని భూస్వామ్య పెత్తందార్లు ఆక్రమణ చేస్తుంటే ప్రతిఘటించినందుకు దళితులపై అక్రమ కేసులు బనాయించారు. దురాక్రమణ చేస్తున్న పెత్తందార్లపై కేసు ఇప్పటి వరకు నమోదు చేయలేదు.

**(9)** శ్రీకాకుళం జిల్లా బూర్జి మండలం బోపిదేవిపేట గ్రామంలో 60 ఎకరాలు గిరిజన భూమిని భూస్వామి ఆక్రమిస్తుంటే ప్రతిఘటించినందుకు గిరిజనులపై పెత్తందార్లు దాడి చేశారు. ఇప్పటి వరకు వారిపై ఎటువంటి కేసు నమోదుచేయలేదు.

**(10)** చిత్తూరు జిల్లా ఏర్పేడు మండలం చింతలపాలెం గ్రామంలో 500 ఎకరాల గిరిజనుల భూమిని అగ్రకులస్తులు ఆక్రమణకు ప్రయత్నించారు. ప్రతిఘటించినందుకు గిరిజనులపై అగ్రకులస్తులే దాడి చేశారు. వారిపై ఎటువంటి కేసు పోలీసులు నమోదు చేయలేదు. ఇందువల్ల గిరిజనులకు రక్షణ కరువైంది.

**(11)** దీనికి ముందు ఇదే గ్రామంలో అగ్రకులస్తుల అక్రమ సాగును ప్రతిఘటించినందుకు గిరిజనులపై దాడి చేసి ఒక గిరిజనుడిని చంపి బావిలో పడేశారు.

**(12)** బుట్టాయిగూడెం మండలం పద్మవారి గూడెం గ్రామంలో 25 ఎకరాల గిరిజనుల భూమి గిరిజనేతరులు ఆక్రమణకు ప్రయత్నం చేశారు. ప్రతిఘటించినందుకు పోలీసులు గిరిజనులపై దాడిచేసి కొట్టడమేగాక, గిరిజనులను నేరస్తులుగా చిత్రించి మర్డర్ కేసు పెట్టి రాజమండ్రి జైలుకు పంపారు.

ఈ విధంగా దాదాపు 60 ఘటనలు జరిగినట్లు వార్తలు తెలుపుతున్నాయి. దాడుల్ని నివారించడానికి ఈ క్రింది సూచనలు చేస్తున్నాం.

**సూచనలు :**

**(ఎ)** జస్టిస్ పున్నయ్య కమీషన్ సిఫార్సులను పకడ్బంధీగా అమలు చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలి.

**(బి)** రాష్ట్రస్థాయి ఎస్సీ, ఎస్టీ విజిలెన్సు అండ్ మానిటరింగ్ కమిటీ ఈ దాడులు, అత్యాచారాలపై విచారణ జరిపి శిక్షించాలని కోరుతున్నాము. అలాగే రాష్ట్ర, జిల్లా వివిధ స్థాయిల్లో మానిటరింగ్ కమిటీలను క్రమం తప్పకుండా జరిపేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.

**(సి)** రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ ఛైర్మన్ పదవీకాలం ముగిసింది. ఇప్పటివరకు ఆ స్థానంలో ఎవ్వరినీ నియమించలేదు. వెంటనే కమీషన్ ఛైర్మన్‌ను నియమించాలని కోరుతున్నాము.

లాక్‌డౌన్, రెడ్‌జోన్లు, కరోనా మూలంగా పోలీసుల జోక్యం ఎక్కువైన నేపథ్యాన్ని అగ్రకుల పెత్తందార్లు అవకాశంగా చేసుకొని ఈ దాడులకు పూనుకుంటున్నారు. దీనిని నివారించే చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వామపక్ష పార్టీలు కోరుతున్నాయి.

అభివందనములతో...

Ramakrishna

**(కె.రామకృష్ణ)**
సిపిఐ

**(పెనుమల్లి మధు)**
సిపిఐ(యం)

సం/-
**(వై.సాంబశివరావు)**
సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ

J. Kishore Babu
**(జాస్తి కిషోర్‌బాబు)**
సిపిఐ(యంఎల్)

**(కాటం నాగభూషణం)**
యంసిపిఐ(యు)

సం/-
**(బి.బంగార్‌రావ్)**
సిపిఐ(యంఎల్) లిబరేషన్

సం/-
**(చిట్టిపాటి వెంకటేశ్వర్లు)**
సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ

**(బి.ఎస్. అమర్‌నాథ్)**
యస్‌యుసిఐ(సి)

**(పి.వి.సుందరరామరాజు)**
ఫార్వర్డ్‌బ్లాక్

**(జానకి రాములు)**
రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ